మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 269
పేజీలు : 3

మంగళవారం -28 ఏప్రిల్, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ







## ప్రజా సమస్యలపై పోరాడేవారికే
# వచ్చే ఎన్నికల్లో టికెట్లు



- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్
- రాష్ట్రంలో దిగజారిన రైతుల పరిస్థితి

**టీ మీడియా ,ఏప్రిల్ 27, హైదరాబాద్ బ్యూరో :**
ప్రజా సమస్యలపై ప్రజాక్షేత్రంలో పోరాడేవారికే వచ్చే ఎన్నికల్లో టికెట్లు ఇస్తానని బీఆర్?ఎస్? అధినేత కేసీఆర్? స్పష్టంచేశారు. సభ్యత్వ నమోదులో లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. లేదంటే ఉద్వాసన తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రైతుల పరిస్థితి అధ్వాన్నంగా మారిందన్న కేసీఆర్ పండిన ప్రతి గింజను కొనుగోలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో ఇప్పుడున్న స్థానాల్లోనే మహిళా రిజర్వేషన్లను అమలు చేయాల్సిందేనని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ ఏర్పాటు గురించి కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని మాజీ సీఎం కేసీఆర్ మండిపడ్డారు. ఆయన చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఒక్కమాట మాట్లాడలేదని, బీఆర్ఎస్ ఎంపీలు లోక్‌సభలో ఉండి ఉంటే రణరంగం సృష్టించేవాళ్లని హెచ్చరించారు. కాళేశ్వరంపై రాజ్యసభలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ మాట్లాడితే బీఆర్?ఎస్ పక్షనేత సురేశ్? రెడ్డి గట్టిగా ఖండించారని గుర్తు చేశారు.

**రైతుల పరిస్థితి దిగజారిపోయింది**
తెలంగాణ గురించి బీజేపీ ఎంపీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే తెలంగాణ కాంగ్రెస్, బీజేపీ నేతలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తనను ఎన్నోసార్లు, ఎంతో మంది మానసిక క్షోభకు గురిచేశారన్న కేసీఆర్, హైదరాబాద్ విషయంలో రాజీపడాలని సోనియాగాంధీ ఎన్నోసార్లు చెప్పారని గుర్తుచేశారు. సోనియాగాంధీ ఎన్నోసార్లు చెప్పినా తాను రాజీపడలేదని, అది తన చిత్తశుద్ధి అని స్పష్టం చేశారు. ప్రజలకు ఇన్ని కార్యక్రమాలు చేసినా ఎందుకు ఓడామో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. 60 లక్షల సభ్యత్వాలు ఉన్నా ఎందుకు ఓడిపోయామో ఆత్మ విమర్శ చేసుకోవాలన్న ఆయన రాశి కాదు వాసి ముఖ్యమన్నారు.

**రాజీనామా చేయమంటే పారిపోయారు**
సింగరేణి కార్మికులకు అన్నీ చేసినా ఆ ప్రాంతంలో ఓడిపోయామన్న కేసీఆర్ కాంగ్రెస్ నేతలు అక్రమాలు, భూకబ్జాలకు పాల్పడుతున్నారన్నారు. ప్రజలు విసుగు చెందారని వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజీనామా చేయాలంటే కిషన్‌రెడ్డి పారిపోయారని గుర్తుచేశారుతెలంగాణ రాష్ట్రంలో రైతుల పరిస్థితి దిగజారిపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ధాన్యం కొనడం చేతకావట్లేదని కేసీఆర్ ధ్వజమెత్తారు. అసలు రాష్ట్రంలో ఏం జరుగుతోందో అర్థం కావట్లేదని తెలిపారు. తెలంగాణ ప్రజలు ఆవేదన చెందుతున్నారని, ఇది ఒక చిల్లర ప్రభుత్వం, ఆ మాటలు ఏంటి? అని దుయ్యబట్టారు. తెలంగాణను కాంగ్రెస్ నాయకులు పెంటకుప్పగా మార్చారని మండిపడ్డారు.అన్ని కమిటీల రద్దు : బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ మినహా మిగతా అన్ని కమిటీలు రద్దు చేస్తూ కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 200 మంది బీఆర్ఎస్ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. బీఆర్ఎస్ సభ్యత్వ నమోదులో సాధారణ సభ్యత్వానికి రూ.10 రుసుము, క్రియాశీల సభ్యత్వానికి రూ.50లుగా నిర్ణయించారు.రాష్ట్రంలో పండిన పంటలన్నీ కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ తీర్మానం చేసింది. మహిళా రిజర్వేషన్లు తక్షణమే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. పండిన పంటలు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానం చేసింది. పంటల కొనుగోళ్లపై బీఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వాన్ని నిలదీయాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. రైతులకు పూర్తి అండగా నిలవాలని చెప్పారు. సభ్యత్వం కోసం ప్రతి జిల్లాకు ఒక రాష్ట్ర కార్యవర్గ సభ్యుడికి ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు ఇవ్వాలని నిర్ణయించారు.

---

## నో స్టాక్ బోర్డులు
# కనిపించకూడదు

- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం



**టీ మీడియా ,ఏప్రిల్ 27 , అమరావతి :**
రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ సమస్యకు సంబంధించి ఇవాళ్టిలోగా సాధారణ పరిస్థితులు నెలకొనేలా చూడాలని సీఎం చంద్రబాబు అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులను ఆదేశించారు. డిమాండ్‌కు తగిన సప్లయ్ ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. సమస్యను చక్కదిద్దేందుకు టాస్క్‌ఫోర్స్, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. ఆయిల్ కంపెనీలు ఉన్నపళంగా పాలసీలు మార్చి ఇబ్బంది పెడితే ఎలా అని నిలదీశారు. వరికోత యంత్రాలకు డీజిల్ కొరత రానివ్వొద్దని సీఎం సూచించారు.

**అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో కాన్ఫరెన్స్?**
ముఖ్యమంత్రి చంద్రబాబు ఉండవల్లి క్యాంపు కార్యాలయం నుంచి అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత తలెత్తడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కంపెనీలు రిటైల్ ఔట్ లెట్లకు ఇంతకు ముందులా క్రెడిట్ ఇవ్వట్లేదని అధికారులు తెలిపారు. క్రెడిట్ ఎందుకు ఇవ్వట్లేదని హెచ్ సి ఎల్ , ఐ ఓ సి ఎల్ , బి పి సి ఎల్ ప్రతినిధులను సీఎం ప్రశ్నించారు. కంపెనీలు, రిటైల్ ఔట్‌లెట్ల మధ్య గ్యాప్ లేకుండా చూసుకోవాలన్నారు.ప్రజల్ని, ప్రభుత్వాన్ని ఉద్దేశపూర్వకంగా ఇబ్బంది పెట్టాలని చూస్తే అనుమతుల విషయంలో పునరాలోచన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. అయిల్ కంపెనీల అసంబద్ధ నిర్ణయాల వల్ల ప్రజలు ఇబ్బందిపడితే సహించేది లేదని తేల్చిచెప్పారు. ప్రజల నిత్యావసరాలకు సంబంధించిన అంశంలో బాధ్యత లేకుండా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. గురువారమే సమస్య గుర్తించామని అధికారులు చెప్పగా 3 రోజుల క్రితమే సమస్య గుర్తించినప్పుడు పరిస్థితిని ఎందుకు చక్కదిద్దలేదని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్య తలెత్తిన తర్వాత ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమయంలో తనకు నివేదికలు ఇవ్వడం కాదని ఫలితాలు చూపించాలని స్పష్టం చేశారు.

**ప్రైవేటు ఆపరేటర్లు బంకులకు సప్లయ్ నిలిపివేత వల్ల సమస్య**
రిటైల్ ఔట్‌లెట్ల దగ్గర వాణిజ్య వియోగదారులు కొనుగోళ్లు జరపడం వల్ల ఈ పరిస్థితి తలెత్తిందని అధికారులు సీఎంకు వివరించారు. రాష్ట్రంలో రోజుకు 6,330 కె ఎల్ పెట్రోల్ అమ్మకాలు జరిగేవని, శనివారం ఒక్కసారిగా 34 శాతం డిమాండ్ పెరిగి అమ్మకాలు 8,489 కె ఎల్ కు చేరాయని వివరించారు. ఆదివారం కూడా సాధారణ డిమాండ్ కన్నా 22 శాతం అధికంగా 7 వేల 750 కె ఎల్ వినియోగం ఉందన్నారు. డీజిల్ విషయంలోనూ ఇదే పరిస్థితి నెలకొందన్నారు.

సాధారణంగా డీజిల్ రోజుకు9,048 కె ఎల్ అమ్మకాలు జరిగేవని, శనివారం ఒక్కసారిగా 16 శాతం డిమాండ్ పెరిగి 10,556 కె ఎల్ కు అమ్మకాలు చేరాయని తెలిపారు. ఆదివారం కూడా సాధారణ డిమాండ్ కన్నా 3 శాతం అధికంగా 9,392 కె ఎల్ వినియోగం ఉందని అధికారులు చెప్పారు. దీనికి తోడు నయారా, రిలయన్స్, జియో లాంటి ప్రైవేటు ఆపరేటర్లు తమ కంపెనీ బంకులకు సప్లయ్ నిలిపివేయడం కూడా సమస్యను మరింత తీవ్రతరం చేశాయని జిల్లా కలెక్టర్లు వివరించారు.

**వరికోత యంత్రాలకు డీజిల్ కొరత రానివ్వొద్దని స్పష్టీకరణ**
మళ్లీ సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు రెవెన్యూ, పోలీస్, లీగల్ మెట్రాలజీ విభాగాలతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు సీఎం ఆదేశించారు. ఒక్కసారిగా సమస్య తలెత్తడంపై విచారణ జరపాలన్నారు. అగ్రి, ఆక్వా సాగు అవసరాలు కూడా పెరిగాయని వరికోత యంత్రాలకు డీజిల్ కొరత రానివ్వొద్దని స్పష్టం చేశారు. రైతులకు కూపన్ విధానం ప్రవేశపెట్టే ఆలోచన చేయాలని కలెక్టర్లు, వ్యవసాయశాఖ అధికారులకు సీఎం సూచించారు. ప్రతీ బంక్ దగ్గర రెవెన్యూ, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడమే కాకుండా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేయాలన్నారు. ఎక్కడా బ్లాక్ అమ్మకాలు జరగడానికి వీల్లేదన్నారు. ఇవాళ్టికి ఎక్కడా నో స్టాక్ బోర్డులు కనిపించకూడదని సీఎం చంద్రబాబు నిర్దేశించారు.

---

# కొత్త పార్టీ తరువాత ఉన్న పార్టీ ఉంటుందా ఊడుతుందా?

- బీఆర్ఎస్‌కి భవిష్యత్ లేదు - ఉద్యమం
- చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి



**టీ మీడియా ,ఏప్రిల్ 27, హైదరాబాద్ బ్యూరో :**
కవిత కొత్త పార్టీ (తెలంగాణ రాష్ట్ర సేన) ఏర్పాటుపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. కొత్త పార్టీ సంగతి తరువాత, ముందు ఉన్న పార్టీ (బీఆర్?ఎస్) ఉంటుందా? ఊడుతుందా? కేసీఆర్ పార్టీకే మనుగడ లేదని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీకి గతం ఉంది తప్ప, భవిష్యత్ లేదని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం అప్పుడు వారు ఎలా మాట్లాడినా సహించారన్న ఆయన, అధికారంలో ఉన్న పదేళ్లు కూడా అలాగే మాట్లాడారని అన్నారు.కేసీఆర్? చావు నేనెందుకు కోరుకుంటా : కేసీఆర్ కుటుంబానికి, బీఆర్ఎస్ పార్టీకి ప్రజలతో ఎలాంటి సంబంధాలు లేవని ధ్వజమెత్తారు. కేసీఆర్ కుటుంబమంతా ఒక్కటేనని, రంగు, రుచి లేదని వ్యాఖ్యానించారు. వారు నటిస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ ప్రాంగణంలో సీఎం రేవంత్‌రెడ్డి విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కేసీఆర్ విశ్రాంతిలో ఉన్న ప్రజాప్రతినిధి అని, ఆయన చావును తానెందుకు కోరుకుంటానని సీఎం రేవంత్ అన్నారు. ఆయన ఆరోగ్యంగా ఉంటేనే తమకు మంచిదన్న రేవంత్? రెడ్డి, కేసీఆర్ మర మనిషో కాదో కుటుంబ సభ్యులకే తెలియాలన్నారు. వివక్ష లేని పాలన కాంగ్రెస్?దని, తమకు ప్రతిపక్షమే లేదన్నారు.కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే కవిత మాటలకు సమాధానం చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్? చేశారు. కవిత చెబుతున్నట్లు

---

# లద్దాఖ్‌లో కొత్తగా ఐదు జిల్లాల ఏర్పాటు

- అమిత్ షా పర్యటన వేళ ఆమోదం



**టీ మీడియా ,ఏప్రిల్ 27 , ఢిల్లీ బ్యూరో :**
కేంద్రపాలిత ప్రాంతమైన లద్దాఖ్‌లో పరిపాలనా సంస్కరణల దిశగా కీలక అడుగు పడింది. ప్రజల దశాబ్దాల కల నెరవేరుస్తూ లద్దాఖ్‌లో కొత్తగా ఐదు జిల్లాల ఏర్పాటుకు లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఆమోదం తెలిపారు. వీటి ఏర్పాటుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌కు ఆమోదం తెలిపినట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఇదొక చరిత్రాత్మక రోజు అని అభివర్ణించియన ఆయన, ప్రజల చిరకాల కోరిక నెరవేరిందని పేర్కొన్నారు.
ఇప్పటివరకు లద్దాఖ్‌లో లేహ్, కార్గిల్ అనే రెండు జిల్లాలు మాత్రమే ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా నుబ్రా,

మిగతా 3లో..

---

# ఎమ్మెల్సీలుగా కోదండరాం

- మంత్రి అజారుద్దీన్ ప్రమాణస్వీకారం



**టీ మీడియా ,ఏప్రిల్ 27 , హైదరాబాద్ బ్యూరో :**
ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, మంత్రి అజారుద్దీన్ ప్రమాణస్వీకారం చేశారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డితోపాటు పలువురు మంత్రులు హాజరయ్యారు.గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌లను నియమిస్తూ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆదేశాల మేరకు సాధారణ పరిపాలన శాఖ ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

**అది వాస్తవం కాదు**
ప్రమాణస్వీకారం అనంతర మంత్రి అజారుద్దీన్ మీడియా మాట్లాడారు. తనకు అవకాశం ఇచ్చిన పార్టీ, రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్సీగా తనను ప్రతిపాదించిన మంత్రిమండలి, పీసీసీకి, రాహుల్‌గాంధీ, ఖర్గే, సోనియాగాంధీకి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తెలంగాణలో మైనార్టీల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తానని వెల్లడించారు. రాజకీయాలు, జీవితంలో ఎత్తుపల్లాలు వస్తుంటాయన్న అజారుద్దీన్ అన్నింటినీ అధిగమిస్తూ ముందుకు సాగాలని సూచించారు. జూబ్లీహిల్స్‌లో ముస్లింల ఓట్ల కోసమే మంత్రి పదవి ఇచ్చారనేది వాస్తవం కాదన్న ఆయన, సీఎం మొదట్నుంచి మైనార్టీలకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి తన మీద పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, ఇప్పుడు తాను కెప్టెన్‌ను కాదని, తమ కెప్టెన్ రేవంత్ రెడ్డి అని స్పష్టం చేశారు.

**ఇచ్చిన మాటను నెరవేరుస్తాం**
పార్టీ ప్లీనరీలో చర్చించాక సమస్య పరిష్కారంపై కార్యాచరణ ప్రకటిస్తామని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ఈ ఎమ్మెల్సీ ఉపయోగపడుతుందని భావిస్తున్నామని, అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని ప్రజలకు హామీ ఇస్తున్నామని చెప్పారు. యూనివర్శిటీల పునరుద్ధరుణ, బీసీ రిజర్వేషన్ల సాధన వంటి అనేక అంశాలపై పని చేస్తూనే ఉన్నామని, తమ పని తాము కొనసాగిస్తూనే ఉన్నామని, ఈ ఎమ్మెల్సీ పదవి అందుకు మరింత ఉపయోగపడుతుందని భావిస్తున్నామని పేర్కొన్నారు.ఇంతకాలం పోరాడినట్లే ప్రజల తరఫున ఇకముందు పోరాడుతామన్నకోదండరాం రాజకీయాల్లో సరళమైన జీవనశైలి చాలా అవసరమని, అది కొనసాగిస్తామని స్పష్టం చేశారు. తమకు ఏ అవకాశం దొరికినా అది ప్రజల కోసం ఉపయోగపడాలని ప్రతిజ్ఞ చేశామని అన్నారు. జయశంకర్‌కు ఇచ్చిన మాటను నెరవేరుస్తామని హామీ ఇస్తున్నామని, అసలైన ఉద్యమకారులను గుర్తించేందుకు ప్రభుత్వం కమిటీ వేస్తామని ప్రకటించిందని, కార్యాచరణ వేగంగా జరగాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని వెల్లడించారు.



# క్యాంపస్ ఇంటర్వ్యూల్లో బీసీ గురుకులాల విద్యార్థుల సత్తా

- 50 శాతం మందికి కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగాలు

**టీ మీడియా,ఏప్రిల్27, మెదక్ :**
మహాత్మా జ్యోతిబా ఫులే బీసీ గురుకుల సొసైటీ క్యాంపస్ రిక్రూట్?మెంట్లో ఉత్తమ ఫలితాలు సాధించింది. డిగ్రీ కాలేజీల్లో బీఏ, బీఎస్సీ, బీకాం, ఇతర కోర్సులు చదువుతున్న చివరి ఏడాది(ఫైనలియర్) విద్యార్థినీ, విద్యార్థుల్లో దాదాపు 50% మంది పలు కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగాలు సాధించారు. ప్రొఫెషనల్ కోర్సులు బోధిస్తున్న కళాశాలల్లో ప్రాంగణ నియామకాలు గగనమైన పరిస్థితుల్లో 2025-26 విద్యా సంవత్సరానికి డిగ్రీ కోర్సులు పూర్తి చేసిన బీసీ రెసిడెన్షియల్ విద్యార్థులు అధిక సంఖ్యలో కొలువులు సాధించి ఔరా! అనిపించారు. విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలను ఫస్ట్? ఇయర్? నుంచే అందించడం, ఉత్తమ బోధన, మెరుగైన మార్కులతో క్యాంపస్ నియామకాల్లో పాల్గొన్న వారిలో అధికశాతం మంది విద్యార్థులకు ఉద్యోగాలు లభించాయి. ఇప్పటివరకు జరిగిన ప్రాంగణ నియామకాల్లో ఏడు కళాశాలల పరిధిలో 1,045 మంది విద్యార్థులకు 501 మంది ఉద్యోగాలకు ఎంపికవడం గమనార్హం. క్యాంపస్ నియామక ప్రక్రియ ఇంకా కొనసాగుతున్నందున ఎక్కువ మందికి ఉద్యోగాలు లభించే అవకాశాలు ఉన్నాయని సొసైటీ వర్గాలు వెల్లడించాయి.




**టాప్‌లో వర్గల్ డిగ్రీ కళాశాల**
ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల సొసైటీల్లో డిగ్రీ కాలేజీలను ప్రారంభించాలని భావించినపుడు పైలట్ ప్రాజెక్టు కింద బీసీ గురుకుల సొసైటీ పరిధిలో మెదక్ జిల్లా వర్గల్‌లో బీసీ గురుకుల డిగ్రీ మహిళా కళాశాల ఏర్పాటైంది. ఈ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల సాధించిన ఫలితాలను విశ్లేషించాక ఎస్సీ, ఎస్టీ, బీసీ సొసైటీల్లో డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేశారు. అకడమిక్ ఫలితాల్లో రికార్డు నెలకొల్పుతున్న వర్గల్ కళాశాల (ప్రాంగణ నియామకాలు) క్యాంపస్ ప్లేస్‌మెంట్లలోను అగ్రస్థానంలో నిలిచింది. ఈ కళాశాలలో 292 మంది చివరి ఏడాది విద్యార్థులు ఉంటే క్యాంపస్ జాబ్? 243 మంది హాజరయ్యారు. వీరిలో 185 మంది విద్యార్థులు వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. మరోవైపు వచ్చే ఏడాది నుంచి విద్యార్థులకు సివిల్స్?పై కూడా శిక్షణ ఇస్తామని బీసీ గురుకుల సొసైటీ సంబంధిత అధికారులు చెబుతున్నారు.

**ఇంటర్ వ్యక్తిగత మార్కుల్లో బీసీ గురుకులాల రికార్డ్**
ఇంటర్ ఉత్తీర్ణతలో అగ్రస్థానంలో నిలిచిన బీసీ గురుకుల సొసైటీ విద్యార్థులు వ్యక్తిగత మార్కుల్లోనూ మెరుగైన ప్రతిభ చూపారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరైన వారిలో 34.75 శాతం మంది విద్యార్థులు వెయ్యికి 900కు పైగా మార్కులు సత్తాచాటారు. బీసీ గురుకుల సొసైటీ విద్యార్థులు సాధించిన మార్కులకు సంబంధించిన వివరాలను సొసైటీ వర్గాలు వెల్లడించాయి. ఉన్నతాధికారుల నిరంతర సమీక్ష, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ కారణంగానే ఈ ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నాయి. ఇంటర్మీడియట్ ఫస్టియర్‌లోనూ బీసీ సొసైటీ విద్యార్థులు 86 శాతం ఉత్తీర్ణతతో రికార్డు సృష్టించారు. 40 శాతం మంది విద్యార్థులు సైన్స్ గ్రూపుల్లో 400, ఆర్ట్స్ గ్రూపుల్లో 440కి పైగా మార్కులను సాధించారు. సిబ్బంది చూపిన ప్రత్యేక శ్రద్ధ కారణంగానే ఉత్తమ మార్కుల సాధనకు వీలైందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి.

# గిరిపుత్రులే కదిలారు

- మెచ్చగూడలో చందాలతో వారధి నిర్మాణం

**టీ మీడియా ,ఏప్రిల్ 27 , అల్లూరి:**
వర్షం వస్తే చాలు ఆ ఊరిలో నుంచి బయటకు వెళ్లాలంటే పెద్ద పోరాటమే చేయాలి. తమకు ఉన్న రోడ్డు సమస్యను ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఎదురు చూడకుండా గిరిజనులంతా ఏకమై సమస్య పరిష్కారానికి ముందడుగు వేశారు. కష్టపడి కూలి చేసుకొని దాచుకున్న డబ్బును తలా ఇంతా చందాలుగా పోగేసి ఏకంగా వంతెన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అల్లూరి జిల్లా అరకులోయ మండలం మెచ్చగూడలో సుమారు 20 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఆ గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేక గిరిపుత్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాగుపై వంతెన లేక బయటికి వెళ్లాలంటే ప్రాణాలు పణంగా పెట్టి దాటాల్సిన దుస్థితి వారిది.



**చందాలు పోగేసి- పరిష్కారం వెతుకుతున్నారు**
మెచ్చగూడకు రహదారి నిర్మించాలని, వాగుపై వంతెన ఏర్పాటు చేయాలని స్థానికులు ఏన్నో ఏళ్లుగా అధికారులు, ప్రజాప్రతినిధులను వేడుకుంటున్నారు. ప్రభుత్వాలు మారినా, ఏళ్లు గడుస్తున్నా సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. దీంతో గిరిజనులంతా కలిసి శ్రమదానంతో మట్టి రోడ్డు నిర్మించుకున్నా వాగుపై వంతెన లేక ఇక్కట్లు తప్పలేదు. దీంతో గిరిజనులంతా ఏకమై 20 కుటుంబాల నుంచి చందాలు పోగేసి సుమారు 10 లక్షల రూపాయలు సేకరించారు. సమీపంలోని వాగు నుంచి ఇసుకను సేకరించి చేయి చేయి కలిపి వారధి నిర్మాణానికి నడుంబిగించారు. రోజూ ఉదయం ఉపాధి హామీ పనికి వెళ్తూ సాయంత్రం వేళల్లో వంతెన నిర్మాణ పనులు చేస్తున్నారు. 15 రోజులపాటు శ్రమించి కొంత మేర వంతెన పూర్తి చేశారు. ఇప్పటికైనా తమ గోడును ఆలకించి వంతెన నిర్మాణానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సహాయం అందించాలని గిరిజనులు కోరుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల నిర్మాణాలు, అభివృద్ధి శరవేగంగా జరుగుతుంది. గిరిజన ప్రాంతాల్లో సైతం రవాణాను మెరుగుపరిచే దిశగా చర్యలు చేపట్టింది ప్రభుత్వం. అయినప్పటికీ తమ పరిస్థితులు మారలేదని మెచ్చగూడ వాసులు ఆందోళన చెందుతున్నారు.

# రాష్ట్ర ప్లీనరీని విజయవంతం చేయాలి

**టీ మీడియా, ఏప్రిల్ 27, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాలలో జిల్లా అధ్యక్షులు యం.ఏ ఖాదర్ పాష అధ్యక్షతన ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటంలో తన వంతు పాత్ర పోషించిన ప్రొఫెసర్ కోదండరాం రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఉద్యమ ఆకాంక్షల సాధనకై ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ఏర్పాటు చేసిన తెలంగాణ జన సమితి పార్టీ నాల్గవ ప్లీనరీ మే 12 వ తేదీన హైదరాబాద్ లోని జలవిహార్ లో జరుగుతుంది ఈ ప్లీనరీలో రాష్ట్రంలోని ప్రధాన సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరుగుతుంది. కావున ప్రతి ఒక్కరు జిల్లా ప్రధాన సమస్యలైన బలవంతపు భూసేకరణ, హార్డ్ వేర్ భూముల సమస్య, పాలిటెక్నిక్ కాలేజ్ సమస్య ఏర్పాటు ,స్థానిక కంపెనీలు, పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఇంకా ఇతర సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరుగుతుంది కావున ప్రతి ఒక్కరు పాల్గొనవలసిదిగా విజ్ఞప్తి చేస్తున్నాను ఈరోజు కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గండు శివ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి షఫీ,పట్టణ ప్రధాన కార్యదర్శి శాంతారావు నాయక్, మండల నాయకులు కార్యకర్తలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# గో సంరక్షణకు ఉద్యమం

- అభిలాష్ హౌదేకార్

**టీ మీడియా, ఏప్రిల్ 27, వనపర్తి బ్యూరో :**
ఆవులు, ఎద్దులను వధించకూడదనే డిమాండ్‌తో గో సమ్మాన్, ఆహ్వాన్, అభియాన్ ఆధ్వర్యంలో హిందూ వాహిని నేతలు పోరాటానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రాల్లో సంతకాల సేకరణ చేపట్టి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా హిందూ వాహిని పాలమూరు విభాగ్ కన్వీనర్ అభిలాష్ హౌదేకార్ మాట్లాడుతూ, భారతదేశంలో గో ఆరాధన, గో సంరక్షణ ప్రపంచ మానవాళికి మేలు చేస్తాయని పేర్కొన్నారు. మనిషి జీవనానికి ఆవులు, ఎద్దులు ఎంతో ముఖ్యమని, వ్యవసాయానికి మాత్రమే కాకుండా గోమూత్రం, ఇతర ఉత్పత్తుల ద్వారా సేంద్రియ వ్యవసాయం అభివృద్ధి చెందుతోందని తెలిపారు. హిందువులకు ఆవు ఆరాధ్యదైవమని, గోవులో సకల దేవతలు నివసిస్తారని విశ్వాసం ఉందన్నారు. గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ గో ఆరాధన ఉద్యమాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 27న గో ఆరాధన దినోత్సవంగా నిర్వహిస్తూ మండల కేంద్రాల్లో సంతకాల సేకరణ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. అనంతరం రాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్, ముఖ్యమంత్రికి విజ్ఞప్తులు పంపించేందుకు స్థానిక ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ప్రభుత్వాలు గో చట్టం అమలు చేయకపోతే, గో పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయకపోతే దేశవ్యాప్తంగా ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. తదనంతరం వనపర్తి ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గో సమ్మాన్ ఆహ్వాన్ అభియాన్ సంస్థకు చెందిన వనపర్తి, గద్వాల్ జిల్లా ఇన్‌చార్జ్ హేమంత్, విశ్వక్సేన గోశాల ట్రస్ట్ రామచార్యులు, హిందూ వాహిని పట్టణ కన్వీనర్ నంద, మణి, నిఖిల్, సాయి తదితరులు పాల్గొన్నారు.





## బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

**టీ మీడియా, ఏప్రిల్ 27, టేక్మాల్:**
టేక్మాల్ మండల పరిధిలోని కోరంపల్లి గ్రామంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పార్టీ శ్రేణులు, నాయకులు ఉత్సాహంగా పాల్గొని గులాబీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ విఠల్ ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని ప్రధాన కూడలి 'జై తెలంగాణ', 'జై బీఆర్ఎస్' నినాదాలతో మారుమోగింది. కార్యక్రమంలో లక్ష్మీమల్లయ్య, కిషన్, రాంరెడ్డి, చంద్రయ్య కుమార్, గంగారములు, రవీందర్, దశరథ్, ఉప్పరి శంకరయ్య, కిష్టయ్య, కల్లు దుర్గయ్య, శ్రీను, బీరప్ప, రాజు, ప్రవీణ్, కేశవులు, నారాయణ, దుర్గ నర్సింలు, లింగం, నవీన్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆవిర్బదినోత్సవ వేడుకలు

**టి మిడియా,ఏప్రిల్ 27 ,ఆత్మకూర్:**
వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో బి. ఆర్. ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మన తెలంగాణ రాష్ట్ర సాధకులు తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ ఆదేశానుసరం మక్తల్ నియోజకవర్గం తొలి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సూచనతో ఈ రోజు ఆత్మకూరు పట్టణం లో అంబేత్కర్ చౌరాస్త దగ్గర మండల కమిటీ ఆధ్వర్యంలో బి. ఆర్. ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో బి. ఆర్. ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు మండల , మున్సిపల్ నాయకులు, అన్ని గ్రామాల అధ్యక్షులు, సభ్యులు పార్టీ అనుభంద సంఘాల అధ్యక్షులు కమిటీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## మెడికల్ కాలేజీకి రాజశేఖర్ పార్థీవ దేహం అందజేత

**టీ మీడియా ,ఏప్రిల్ 27 ,ఆత్మకూర్ :**
వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణానికి చెందిన రిటైర్డ్ డిఏఓ,ఎం రాజశేఖర్ రావు మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులు సోమవారం వనపర్తి మెడికల్ కళాశాలకు ఇచ్చారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ... మనిషి బ్రతికి ఉన్నప్పుడు.. సమాజ సేవ చేయడం సహజం, చనిపోయిన వ్యక్తి మృతదేహాన్ని వైద్య విద్యార్థులకు ఉపయోగానికి ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ సతీమణి నాగమణి కుమారుడు వెంకట నాగేంద్ర ప్రసాద్, కుమార్తెలు విజయలక్ష్మి,నాగజ్యోతి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## సంత స్థలం వివాదం పై ఎమ్మెల్యేను కలిసిన సంత పరిరక్షణ సమితి

**టీ మీడియాఏప్రిల్ 27 , పెబ్బేరు :**
పెబ్బేరు సంత స్థల విషయం కోర్టు పరిధిలో ఉన్నందువలన వాటి సాధ్యా సాధ్యాలను సమీక్షించి జిల్లా కలెక్టర్ తో చర్చించామని అలాగే వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డినీ కలవగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే టెండర్ నిర్వహించి సంత స్థలానికి శాశ్వత పరిష్కారం చూపిస్తామని పెబ్బేరు సంత పరిరక్షణ సమితి సభ్యులకు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి సంత పరిరక్షణ సమితి నాయకులు గోల్డ్ బాలస్వామి దయాకర్ రెడ్డి ఎల్ల స్వామి బాలరాజు బుర్రమోని రాములు తదితరులు పాల్గొన్నారు.



## కారేపల్లి ఘనంగా బీఆర్ఎస్ అవిర్భావ దినోత్సవం

**టీ మీడియా,ఏప్రిల్27,సింగరేణి(కారేపల్లి):**
బీఆర్ఎస్ అవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రమైన కారేపల్లిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లోని తెలంగాణతల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ జెండాను ఎగరవేశారు. ఈసందర్భంగా ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీలు ఉన్నం వీరేందర్, వాంకుడోత్ జగన్, మాజీ వైఎస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు లు మాట్లాడుతూ మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అగ్రహానికి గురై కూలీ పోయే దశకు వచ్చిందన్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో టీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి బాటలు వేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను నమ్మించి మోసం చేస్తుందన్నారు. కార్యకర్తల బలమే బీఆర్ఎస్‌కు బలమని రానున్నది కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తాతా వెంకటేశ్వర్లు, జర్పుల హచ్చు, బానోత్ రాందాస్, జూంకీలాల్, భూక్యా చందునాయక్, సోమందుల నాగరాజు, గంగరబోయిన మురళి,జాలా సాంబ, పిల్లి వెంకటేశ్వర్లు, గంగరబోయిన సత్యం, మణిగొండ నాగేశ్వరరావు, సూరపురెడ్డి తిరుపతిరెడ్డి, చింతల కృష్ణ,గుగులోత్ భగవాన్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ జెండా ఆవిష్కరణలు

**టీ మీడియా, ఏప్రిల్ 27, పెబ్బేరు :**
పెబ్బేరు పట్టణ పార్టీ అధ్యక్షుడు వి దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ బిఆర్ఎస్ పార్టీ ఏర్పడి 25 వసంతాలు పూర్తి అయి 26 వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా పెబ్బేర్ పట్టణంలో పెద్ద ఎత్తున జెండ ఆవిష్కరణచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్ మాజీ వైస్ చైర్మన్ కర్రెస్వామి యాదవ్ కౌన్సిలర్ లు సౌజన్య దిలీప్ కుమార్ రెడ్డి హరిశంకర్ నాయుడు మంగరాయి మన్యం మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ పున్నా విశ్వరూపం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రె స్వామి మాజీ కౌన్సిలర్ చిన్న ఎల్లారెడ్డి ఎద్దుల సాయినాథ్ పబ్బా శేఖర్ గౌడ్ గోనెల సహదేవుడు వేణు నరేష్ శ్రీనివాస్ రెడ్డి బస్వరాజ్ గౌడ్ భారతి వసంత్ కె బాలస్వామి బాలకృష్ణ అఖిల్ చారి శేఖరా చారి రమేష్ వెంకట్ రెడ్డి సురేష్ గంగన్న కరణ్ తదితరులు పాల్గొన్నారు.







## కో ఆప్షన్లను ఎన్నుకున్న మున్సిపాలిటీ

**టీ మీడియా, ఏప్రిల్ 27, ఆత్మకూరు :**
వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీలో ఏ రోజు కోఆప్షన్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. నాలుగు కో ఆప్షన్ పదవుల్లో రెండు మహమ్మద్ జాంగిర్, శ్రీమతి సనా మైనారిటీల కేటాయించగా రెండు కడియాల శ్రీనివాసులు సౌజన్య గంగాధర్ లకు బీసీలకు కేటాయించారు. ఆత్మకూర్ మున్సిపల్ చైర్మన్ నాగమణి వైస్ చైర్మన్ నల్గొండ శ్రీనివాసులు మున్సిపల్ కమిషనర్ చికెన్ శశిధర్ ఆధ్వర్యంలో జరిగాయి. కాంగ్రెస్ పార్టీలో 40 సంవత్సరాల నుండి పనిచేస్తున్న సీనియర్ నాయకులకు కాకుండా కొత్తవారికి ఇవ్వడంతో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుర్రుగా ఉన్నారు. ఎస్సీలకు క్రిస్టియన్లకు కో ఆప్షన్ పదవులు ఇవ్వకపోవడంతో ఎస్సీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఈ విషయంపై మంత్రి శ్రీహరితో మాట్లాడుతామని తమ హక్కులను సాధించుకుంటామని ఎస్సీ నాయకులు బాల మన్యం తెలిపారు.

## నిర్లక్ష్యానికి మారుపేరు మున్సిపాలిటీ

- ప్రతాపరెడ్డి పార్కు అందుకు నిదర్శనం

**టీ మీడియా, ఏప్రిల్ 27, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలో మార్నింగ్ వాక్ కు వెళ్తున్న ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ కు సూరవరం ప్రతాపరెడ్డి పార్క్ ను చూసి అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతూ, ప్రజల సొమ్ము గాలికి వదిలేస్తూ, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పక్కన ఉన్న పత్రికా సంపాదకుడు, రచయిత, వనపర్తి మొదటి ఎమ్మెల్యే అయిన సురవరం ప్రతాపరెడ్డి పార్కు నిర్లక్ష్యంగా వదిలి వేయడం చూస్తే అర్థం ఆవుతుంది. మిగతా పార్కుల పరిస్థితి అనీ ఎత్తి చూపుతూ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పక్కన ఉన్న ఈ పార్క్ ను స్థానిక ఎమ్మెల్యే వెంటనే పరిశీలించి పార్కును అభివృద్ధి చేయాలని, పార్కును అభివృద్ధి చేసి అక్కడ కూర్చోవడానికి బెంచీలు ఏర్పాటు చేసి, మధ్యలో రేకులతో నీడ కల్పించాలని, ఈ పార్కును సీనియర్ సిటిజన్స్ కు అప్పజెప్పాలని దాని నిర్వహణ వారే చూసుకుంటారని, అఖిలపక్ష ఐక్యవేదిక తరపున జిల్లా కలెక్టర్ కి, ఎమ్మెల్యేకి అఖిలపక్ష ఐక్యవేదిక తరపున డాక్టర్ సతీష్ యాదవ్ డిమాండ్ చేశారు.





## ఆవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని తహసిల్దార్ కు వినతి పత్రం

**టీ మీడియా ,ఏప్రిల్27 , పెబ్బేరు :**
పెబ్బేరు పట్టణంలోగోవుని జాతీయ ప్రాణిగా ప్రకటించాలని గో రక్షక దళం ప్రతిఊర్లో చేస్తున్న సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా పెబ్బేరు మండల పరిధిలోఇప్పటివరకు సేకరించిన సంతకాలతో కూడిన కరపత్రాలను వాటితో పాటు గోవుని జాతీయ ప్రాణిగా ప్రకటించాలని ఒక వినతి పత్రాన్ని పట్టణ ఎమ్మార్వో ఆఫీస్ లోపెబ్బేరు హిందూ జాగృతం సభ్యుల ఆధ్వర్యంలో సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమశీ లో ప్రజలు హిందూ జాగృతం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# తెలంగాణలో మరోసారి పెట్రోల్ కొరత

- బంకుల వద్ద బారులుతీరిన వాహనదారులు



**టీ మీడియా ,ఏప్రిల్ 27 , హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణ రాష్ట్రంలో మరోసారి పెట్రోల్, డీజిల్ కష్టాలు మొదలయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో పెట్రోల్, డీజిల్ కొరత ప్రజలను ఇబ్బంది పెడుతోంది. రాత్రి నుంచి పలు పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. పెట్రోల్, డీజిల్ కొరత వల్ల వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. స్టాక్ ఉన్న పెట్రోల్ బంకుల్లో పెద్ద సంఖ్యలో బారులు తీరారు. గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నో స్టాక్ బోర్డుల దర్శనం**

హైదరాబాద్‌లో కొన్నాళ్లుగా సీఎన్‌జీ కొరత కొనసాగుతోంది. సీఎన్‌జీ కోసం బంకుల ముందు ఆటోలు బారులు తీరాయి. పలు జిల్లాల్లోనూ పెట్రోల్, డీజిల్ దొరకటం లేదని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాల్లోనూ పెట్రోల్ బంకుల్లో నోస్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. కొన్నిచోట్ల పెట్రోల్ లభ్యత ఉండగా, డీజిల్‌కు కొరత ఉంది.

**సమస్యను త్వరగా పరిష్కరించాలని వేడుకోలు**

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో పెట్రోల్ కొరత ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది. రాత్రి నుంచి అనేక పెట్రోల్ బంకుల్లో ఇంధనం అందుబాటులో లేకపోవడంతో బంకులు మూసివేశారు. దీంతో ఉద్యోగులు, ఇతర పనుల కోసం బయటకు వెళ్లాల్సిన వారు అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. మరికొన్ని పెట్రోల్ బంకుల్లో మాత్రమే ఇంధనం లభించడంతో ఆ బంకుల వద్ద వాహనదారులు బారులు తీరుతున్నారు. క్యూలో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇంధన సరఫరా సమస్యను త్వరగా పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా డీజిల్, పెట్రోల్ కొరతతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మహబూబాబాద్ పట్టణంలో 12 పెట్రోల్ బంక్?లు ఉండగా ఉదయం నుంచి అన్ని బంక్?లలో నో స్టాక్ అనే బోర్డులు దర్శనమిస్తున్నాయి. దీంతో లారీలు, ట్రాక్టర్లు, రైతులు, వ్యాపారులు, క్రషర్ మిల్లులు, వరి కోత, మొక్క జొన్న నూర్పిడి యంత్రాల దారులు ఇబ్బందులు పడుతున్నారు. తమ వద్ద నిల్వ చేసుకున్న డీజిల్ అయిపోవడంతో వ్యవసాయ, ఆర్థిక కార్యకలాపాలు ఎక్కడికక్కడే ఆగిపోయాయని తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు

**అపోహలకు గురికావద్దు**

తెలంగాణలో పెట్రోల్, డీజిల్, ఎల్?పీజీ గ్యాస్ సరఫరాకు నిల్వలు సమృద్ధిగా ఉన్నట్లు తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ఎటువంటి అపోహలకు గురికావద్దని సూచించారు. రోజుకి 9,574 కిలో లీటర్ల పెట్రోల్, 14,457 కిలో లీటర్ల డీజిల్ మొత్తం 24,000 కిలో లీటర్ల పైగా పెట్రోల్, డీజిల్?లను బంకుల ద్వారా వాహనదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే వినియోగదారులకు 2 లక్షల 22 వేలకు పైగా ఎల్?పీజీ గ్యాస్ సిలిండర్లు డెలివరీ చేస్తున్నట్లు తెలిపారు. పెట్రోల్, డీజిల్ సరఫరా, గ్యాస్ డెలివరీలపై పౌర సరఫరాల శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1967 ను సంప్రదించాలని కోరారు.

# కొత్త పార్టీ తరువాత ఉన్న పార్టీ ఉంటుందా ఊడుతుందా?

(మొదటిపేజీ తరువాయి..)

కేసీఆర్ ఎవరి బందీలో ఉన్నారని, కేసీఆర్ మర మనిషా మనసున్న మనిషా అని కవితకు జవాబివ్వాలన్నారు. బీజేపీతో పొత్తు పెట్టుకోనని కేసీఆర్ దేవుడిపై ఒట్టు వేస్తారా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎక్స్‌పైరీ గడువు తీరిందని ఇక ఆ పార్టీతో పనిలేదని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ చచ్చిన శవంతో సమానమని, కేసీఆర్ తన శత్రువు కాదని కేవలం రాజకీయ ప్రత్యర్థి మాత్రమే అన్నారు. కేసీఆర్‌కు చెడు జరగాలని కోరుకుంటోంది ఆయన కుటుంబమేనని అన్నారు.

**కేంద్రంపై ఒత్తిడి తెస్తాం**

పీసీ ఘోష్ కమిషన్ నివేదికను హైకోర్టు తప్పుపట్టలేదని, కొన్ని సాంకేతిక లోపాలున్నాయని మాత్రమే చెప్పిందని అన్నారు. నివేదిక ఆధారంగా చర్యలు వద్దని కోర్టు చెప్పినట్లు తెలిపారు. కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ తర్వాతే చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలని కేంద్రంపై ఒత్తిడి తెస్తామని పేర్కొన్నారు. సీబీఐ వివరాలు కోరితే అన్నీ ఇస్తామని, విచారణ మొదలైతే అన్నీ బయటకు వస్తాయని చెప్పారు. సీబీఐ విచారణ కోరితే కేంద్రం 48 గంటల్లో లోపల వేస్తామన్నారని సీఎం గుర్తు చేశారు. సీబీఐ విచారణ కోరినా కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడట్లేదు? అని, విచారణ కోసం కేంద్రం వద్దకు వెళ్తామని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసు కోర్టు పరిధిలో ఉందని తోసిపుచ్చారు.

**అసెంబ్లీ భవనాలకు నష్టం కలగకూడదు**

పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ ప్రాంగణం ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. అసెంబ్లీ ప్రాంగణం భద్రతను పటిష్టం చేయాలని ఆదేశించారు. అసెంబ్లీ ప్రాంగణంలో చేపట్టాల్సిన పనులపై అంతకుముందు శాసనమండలి కాన్ఫరెన్స్ హాల్?లో సీఎం రేవంత్ రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ ప్రసాద్ కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం అధికారులకు పలు సూచనలు చేశారు. సభ గౌరవం పెరిగేలా చర్యలు తీసుకోవాలని, మెంబర్స్?కు మరింత ప్రైవసీ ఉండాలన్నారు. పబ్లిక్ గార్డెన్?లో మెంబర్స్ కోసం క్లబ్ ఏర్పాటు చేయాలని, ఈ ప్రాంతంలో సభ్యుల కోసం వాకింగ్ ట్రాక్, క్రీడల కోసం ఏర్పాట్లు ఉండాలని తెలిపారు. వచ్చే సమావేశాల నాటికి సెంట్రల్ హాల్ సిద్ధం కావాలన్నారు. హెరిటేజ్ భవనాలకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు

## ముదిగొండలో మిన్నంటిన గులాబీ సంబరాలు

- కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రాన్ని కాపాడుతుందన్న నాయకులు



**టీ మీడియా ,ఏప్రిల్ 27 , ముదిగొండ**

తెలంగాణ రాష్ట్ర సమితి (ప్రస్తుత బి.ఆర్.ఎస్) ఆవిర్భవించి 25 వసంతాలు (సిల్వర్ జూబ్లీ) పూర్తయిన సందర్భంగా ముదిగొండ మండల కేంద్రంలో శనివారం పార్టీ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముదిగొండ ప్రధాన సెంటర్ నందు గ్రామ అధ్యక్షులు తేరాల రామారావు గౌడ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గులాబీ శ్రేణులు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకుంటూ సంబరాలు చేసుకున్నారు.

**అభివృద్ధి ప్రదాత కేసీఆర్:**

ఈ సందర్భంగా జిల్లా నాయకులు మరియు మాజీ సర్పంచ్ మందరపు లక్ష్మీ వెంకన్న మాట్లాడుతూ.. 2001 ఏప్రిల్ 27న ముషీరాబాద్ కేంద్రంగా ఉద్యమ ప్రస్థానాన్ని ప్రారంభించిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు, 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటంతో తెలంగాణను సాధించారని కొనియాడారు. పదేళ్ల కాలంలో ఎన్నో సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టారని, ఆయన పాలన మళ్ళీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.

**ప్రభుత్వంపై విమర్శలు:**

ఉద్యమ నాయకులుపొనుకుల కోటేష్ యాదవ్ మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికొదిలేసిందని విమర్శించారు. నేడు రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో మళ్ళీ కేసీఆర్ కే పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షులు షేక్ ఖాజా, మండల నాయకులు కొమ్మూరి రమేష్, నాయిని వెంకన్న, మల్లారపు నరేష్, అంతోటి ఉదయ్ కుమార్, పటాన్ మస్తాన్, షేక్ అజీజ్, అక్రమ్, సైదాపాషా, నాగుల్ మీరా, డి చారి, దొనకొండ నాగరాజు తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరి పై మండిపడ్డ ఎంఐఎం నేతలు




**టీ మీడియా ,ఏప్రిల్ 27 ,ఆత్మకూర్:**

వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీలో జరిగిన తాజా మున్సిపల్ ఎన్నికల్లో ఆల్ ఇండియా మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం) పార్టీ వార్డు 10 నుండి ఒక మహిళ అభ్యర్థిని నిలబెట్టింది. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అభ్యర్థి తరపున మజ్లిస్ అభ్యర్థిని తప్పుకోవాలని, స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి వాకటి శ్రీహరి మజ్లిస్ నాయకులతో మాట్లాడి, ఎన్నికల నుంచి తప్పుకుంటే కోఆప్షన్ పదవి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ హామీని నమ్మి ఎంఐఎం మజ్లిస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా విత్ డ్రా చేసుకున్నారు, ఆత్మకూరు మొత్తం పది వార్డుల్లో మజ్లిస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారు. కానీ ఈ రోజు జరిగిన కోఆప్షన్ సభ్యుల ఎంపికలో ఎంఐఎం పార్టీకి కో ఆప్షన్ పదవి ఇవ్వలేదు. దీనితో పార్టీ నాయకులు కార్యకర్తల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. మజ్లిస్ మండల అధ్యక్షుడు నిరంజన్ టౌన్ అధ్యక్షుడు మహ్మద్ ఇమ్రాన్, జనరల్ సెక్రటరీ మహ్మద్ జావేద్, మహ్మద్ షాకిర్ మహ్మద్ సమీర్ మాట్లాడుతూ మంత్రి వాకటి శ్రీహరి హామీ నిలబెట్టుకోలేదని తెలిపారు. తమ వద్ద దీనికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయని చెప్పారు. ఎంఐఎం కు న్యాయం చేయాలని వారు కోరారు. లేకపోతే తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ని, భారత ఎన్నికల సంఘానికి పూర్తిస్థాయి ఆధారాలతో ఫిర్యాదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## ఠాగూర్ స్టేడియంలో అస్మిత అండర్16 బాలికల ఫుట్బాల్ పోటీల ప్రారంభోత్సవం

**టీ మీడియా ,ఏప్రిల్ 27, రామకృష్ణాపూర్;**

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పట్టణంలోని ఠాగూర్ స్టేడియంలో అస్మిత ఖేలో ఇండియా అండర్-16గర్ల్స్ స్టేట్ లెవెల్ ఛాంపియన్షిప్-2026 రాష్ట్ర స్థాయి పోటీలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా టీఎఫ్ఏ రాష్ట్ర కార్యదర్శి పీజీ పాల్గుణ,మున్సిపల్ చైర్మన్ గొడిసెల సంధ్యారాణి రాజా రమేష్, వైస్ చైర్మన్ మిట్టపల్లి సరిత శ్రీనివాస్ ,ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి, మందమర్రి సీఐ రమేష్,పట్టణ ఎస్సై శ్రీధర్ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ ఈ పోటీల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి యువ క్రీడాకారిణులు పాల్గొంటున్నారు. ఈ పోటీలు లీగ్ కమ్ నాక్‌అవుట్ పద్ధతిలో జరుగుతాయని,యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. అందువల్ల క్రీడాభిమానులు,ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు,వొడ్నాల శ్రీనివాస్, సీనియర్ ఫుట్బాల్ క్రీడాకారులు,కాంగ్రెస్ కౌన్సిలర్స్, బిఆర్ఎస్ కౌన్సిలర్,పట్టణ రాజకీయ నాయకులు,టీం కోచ్ లు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.




# బీజేపీలోకి ఏడుగురు ఆప్ ఎంపీలు

- రాజ్యసభ ఛైర్మన్ పచ్చజెండా
- 113కి చేరిన కమలదళ బలం



**టీ మీడియా,ఏప్రిల్27, ఢిల్లీ బ్యూరో :**

బీజేపీలోకి ఏడుగురు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎంపీల విలీనానికి రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ అధికారికంగా అనుమతించారు. దీంతో పెద్దల సభలో బీజేపీ సంఖ్యాబలం 106 నుంచి 113కు పెరిగింది. ఇక ఇదే సమయంలో రాజ్యసభలో ఆప్ ఎంపీల సంఖ్యాబలం 3కు తగ్గిపోయింది. రాజ్యసభ ఛైర్మన్ తాజా నిర్ణయం అనంతరం విడుదల చేసిన ఒక నోటిఫికేషన్‌లో ఈ వివరాలను ప్రస్తావించారు. రాజ్యసభ అధికారిక వెబ్‌సైట్‌లోనూ బీజేపీ ఎంపీల జాబితాలో ఈ ఏడుగురు ఆప్ ఎంపీల పేర్లను పొందుపరిచారు. బీజేపీలో విలీనమైన ఏడుగురు ఆప్ ఎంపీల్లో రాఘవ్ చడాధ, సందీప్ పాఠక్, అశోక్ కుమార్ మిట్టల్, హర్భజన్ సింగ్, స్వాతీ మాలీవాల్, రాజీందర్ గుప్తా, విక్రమ్‌జిత్ సింగ్ సాహ్నీ ఉన్నారు. ఇప్పుడు రాజ్యసభలో మిగిలిన ఆప్ ఎంపీల్లో సంజయ్ సింగ్ (ఢిల్లీ), ఎన్ డీ గుప్తా (ఢిల్లీ), బల్బీర్ సింగ్ సీచేవాల్ (పంజాబ్) ఉన్నారు.

**ఇక ఆ ఏడుగురు మావాళ్లే**

బీజేపీలో ఏడుగురు ఆప్ ఎంపీల విలీనాన్ని రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ఆమోదించారంటూ కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ట్వీట్ చేశారు. ఇక నుంచి రాఘవ్ చడాధ, సందీప్ పాఠక్, అశోక్ కుమార్ మిట్టల్, హర్భజన్ సింగ్, స్వాతీ మాలీవాల్, రాజీందర్ గుప్తా, విక్రమ్‌జిత్ సింగ్ సాహ్నీ బీజేపీ పార్లమెంటరీ పార్టీ సభ్యులని ఆయన వెల్లడించారు. ఈ ఏడుగురు ఎంపీలు ఎన్నడూ రాజ్యసభలో దూషణలు చేయలేదన్నారు. క్రమశిక్షణారాహిత్యం, అసమంజస ప్రవర్తనలకు వారు పాల్పడలేదని కిరణ్ రిజిజు చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో దేశ నిర్మాణం చేస్తున్న ఎన్‌డీఏ కూటమిలోకి ఆ ఎంపీలకు స్వాగతం పలుకుతున్నానని ఆయన తెలిపారు. 'తుక్డే తుక్డే ఇండి అలయన్స్'కు ఇక వీడ్కోలు అని వ్యాఖ్యానించారు.

ఫిరాయింపు ఎంపీలు / ఆప్రాఘవ్ చడాధ సారథ్యంలో ఆప్ ఎంపీలు కలిసి శుక్రవారం రోజే (ఏప్రిల్ 24న) బీజేపీలో చేరారు. తామంతా ఆప్ పార్టీ నుంచి వైదొలుగుతున్నట్లు వారు వెల్లడించారు. ఏడుగురు ఆప్ ఎంపీలతో కూడిన తమ వర్గాన్ని బీజేపీలో విలీనం చేయాలని అదే రోజున రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్‌కు వినతిపత్రాన్ని అందించారు. రాజ్యసభలోని ఆప్‌నకు చెందిన మొత్తం 10 మంది ఎంపీల్లో మూడింట రెండోవంతు మంది (ఏడుగురు) కలిసికట్టుగా ఉన్నందున ఈ విలీనం రాజ్యాంగపరంగా చెల్లుబాటు అవుతుందని వారు వాదించారు. ఫిరాయింపు నిరోధక చట్టం ప్రకారం అనర్హత వేటు అనేది తమ ఏడుగురికి వర్తించదని రాజ్యసభ ఛైర్మన్‌కు తెలిపారు. ఇక తమ పార్టీ నుంచి ఫిరాయించిన ఏడుగురు ఎంపీల రాజ్యసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ ఆదివారం రోజు రాజ్యసభ ఛైర్మన్‌కు ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ ఒక పిటిషన్‌ను సమర్పించారు. పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం ప్రకారం ఆ ఏడుగురు ఎంపీలపై అనర్హత వేటు వేయాలని ఆయన కోరారు. పార్టీ ఫిరాయించే లోక్‌సభ, రాజ్యసభ ఎంపీల సంఖ్య మూడింట రెండో వంతు ఉన్నా, ఆ సమూహానికి చట్టపరమైన గుర్తింపు దక్కదన్నారు. అయితే ఏడుగురు ఆప్ ఎంపీల విలీన విన్నపానికే రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ఆమోదం తెలపడం గమనార్హం.

**కీలక వ్యాఖ్యలతో రాఘవ్ చడాధ ఎగ్జిట్**

ఆప్ నుంచి వైదొలిగే వేళ ఎంపీ రాఘవ్ చడాధ కీలక వ్యాఖ్యలు చేశారు. అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ తన ఆశయాలు, సూత్రాలు, విలువలు, నైతికత నుంచి దారి తప్పిందని ఆయన ఆరోపించారు. అవినీతి వ్యతిరేక పోరాటాన్ని ఆప్ వదిలేసిందన్నారు. అందుకే తాను బీజేపీలో చేరుతున్నానని చడాధ వెల్లడించారు. తాను ఇన్నాళ్లూ తప్పుడు పార్టీలో ఉన్న సరైన వ్యక్తిని అని ఆయన వ్యాఖ్యానించారు. ఆప్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం తగ్గిందని, కేవలం కొందరి నిర్ణయాలకే ప్రాధాన్యం ఉంటుందని విమర్శించారు. దీనిపై పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ స్పందిస్తూ, ఫిరాయించిన ఏడుగురు ఎంపీలను ద్రోహులుగా అభివర్ణించారు. ఆప్‌ను విచ్ఛిన్నం చేయడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. పంజాబ్ ప్రజలకు బీజేపీ ద్రోహం చేసిందన్నారు.

# మా లెక్కలు వేరు

- ఒకటికి నాలుగు రెట్ల ప్రతీకారం
- ట్రంప్‌నకు ఇరాన్ వార్నింగ్



**టీ మీడియా ,ఏప్రిల్ 27 , ఢిల్లీ బ్యూరో :**

రెండో విడత శాంతి చర్చల వేళ మూడు రోజుల్లో ఒప్పందం కుదుర్చుకోవాలని, లేకపోతే చమురు పైప్?లైన్లను పేల్చేస్తాని ఇరాన్?కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. దీనిపై ఇరాన్ తీవ్రంగా స్పందించింది. దేశ మౌలిక సదుపాయాలకు నష్టం కలిగించే ఏ విషయానికైనా మద్దతు ఇచ్చే దేశాలపై నాలుగు రెట్లు ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ ఉపాధ్యక్షుడు ఇస్మాయిల్ సగ్‌హబ్ ఇస్ఫహానీ తెలిపారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. ఇరాన్? సుదపాయాలపై ఏ దాడి జరిగినా దానికి ప్రతిస్పందనగా తీవ్రమైన చర్యలు తీసుకుంటాం. దిగ్బంధనం ఫలితంగా చమురు క్షేత్రాలతో పాటు మా దేశ మౌలిక సదుపాయల్లో దేనికైనా నష్టం జరిగితే సహించేది లేదు. అందుకు మద్దతు ఇచ్చే దశాల్లోని అదే మౌలిక సదుపాయలకు నాలుగు రెట్ల నష్టం కలిస్తామని మేం హామీ ఇస్తున్నాం. మా లెక్కలు వేరు. ఒక చమురు బావి అంటే నాలుగు చములు బావులు' అని ఇస్మాయిల్ సగ్?హబ్ తెలిపారు.

**పాకిస్థాన్ మధ్యవర్తిత్వంపై ఇరాన్ ప్రశ్నలు**

మరోవైపు, అమెరికా- ఇరాన్? రెండో విడత చర్చల అనిశ్చిత నేపథ్యంలో పాకిస్థాన్ మధ్యవర్తిత్వంపై ఇరాన్ కీలక వ్యాఖ్యలు చేసింది. పాకిస్థాన్ తటస్థ వైఖరితో సమర్థవంతంగా వ్యవహరించగలదా అని ఇరాన్ ఎంపీ, జాతీయ భద్రత విదేశాంగ విధాన కమిషన్ అధికార ప్రతినిధి ఇబ్రహీం రెజాయి ప్రశ్నించారు. పాక్ సరైన మధ్యవర్తి కాదని, ఇస్లామాబాద్‌లో దౌత్యానికి అనుకూల పరిస్థితులు లేవని తెలిపారు. ఇరాన్? పార్లమెంట్?లో మాట్లాడుతూ ఈ మేరకు రెజాయి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పాకిస్థాన్? తమకు మంచి మిత్ర దేశమేనని, కానీ చర్చలకు సరైన మధ్యవర్తి కాదని రెజాయి అన్నారు. మధ్యవర్తిత్వానికి అవసరమైన విశ్వసనీయత పాక్? లేదని పేర్కొన్నారు. పాక్ అమెరికా ప్రయోజనాలకు అనుగుణంగా ప్రవర్తిస్తుందని, కానీ ఆదేశ వైఖరిని సవాలు చేయడాన్ని అసలు సహించదని అన్నారు. లెబనాన్? విషయంలోనూ అమెరికా అంగీకరించలేని విధంగా డిమాండ్లను తెరపైకి తీసుకొచ్చిందని, ఆ సమయంలో పాక్? నేతలు ఎవరూ అడ్డు చెప్పలేదని గుర్తు చేశారు. మధ్యవర్తులు నిష్పక్షపాతంగా ఉండాలే కానీ, ఒకరివైపు ఉండటం కరెక్ట్ కాదని తెలిపారు. చర్చల విషయంలో ఇప్పటివరకు పాక్ నేతలు చేసిన చర్యలు చూస్తే వారు నిష్పక్షపాతంగా వ్యవహరించగలరా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు.

**ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్**

యుద్ధం ముగించటానికి, కాల్పుల విరమణకు అంగీకరించడానికి కేవలం 3రోజుల సమయం మాత్రమే ఉందని ఇరాన్?కు డొనాల్డ్ ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. లేదంటే వారి చమురు పైపులైన్లు పేలిపోతాయని తెలిపారు. ఫాక్స్ న్యూస్ కు ఇంటర్వ్యూ ఇచ్చిన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ చమురు ఎగుమతులను కొనసాగించలేకపోతే, యాంత్రికంగా, భూమి సహజశక్తుల కారణంగా పైపులైన్లు విఫలమవుతాయన్నారు. ఇరాన్ కు భారీ పరిమాణంలో చమురు సరఫరా వ్యవస్థ ఉందని, ఏదైన కారణం చేత అది మూసుకుపోతే అప్పుడు ఇంధనాన్ని కంటైనర్లు లేదా నౌకల్లో నింపడం సాధ్యంకాదన్నారు. ప్రస్తుతం ఇరాన్ అదే పరిస్థితి ఎదుర్కొటోందన్న ట్రంప్, దిగ్బంధనం కారణంగా వారివద్ద నౌకలు కూడా లేవని తెలిపారు.

## ఇస్లామాబాద్ పర్యటన విజయవంతం

ఇరాన్ విదేశాంగ మంత్రి అరాగ్చీఇదిలా ఉండగా రెండో విడత శాంతి చర్చలపై అనిశ్చిత నెలకొన్న వేళ తన పాకిస్థాన్ పర్యటన విజయంవంతగా అయ్యిందని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ తెలిపారు. పాక్? అత్యున్నత నాయకత్వంతో ఫలప్రదమైన చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు. అమెరికా-ఇరాన్ మధ్య జరగనున్న రెండో దఫా చర్చలు ఏ దిశగా సాగాలి, ఏ పరిస్థితుల్లో కొనసాగాలి అనే అంశాలపై చర్చించినట్లు వెల్లడించారు. సోమవారం ఉదయం రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌కు చేరుకున్న తర్వాత ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

# లద్దాఖ్‌లో కొత్తగా ఐదు జిల్లాల ఏర్పాటు

(మొదటిపేజీ తరువాయి..)

షామ్, చాంగ్‌థాంగ్, జన్‌స్కర్, ద్రాస్ జిల్లాలు ఏర్పాటు కానున్నాయి. దీంతో లద్దాఖ్‌లో మొత్తం జిల్లాల సంఖ్య రెండు నుంచి ఏడుకు పెరగనుంది. లేహ్ జిల్లా నుంచి నుబ్రా, షామ్, చాంగ్‌థాంగ్ అనే మూడు జిల్లాలను ఏర్పాటు చేయగా, కార్గిల్ జిల్లా నుంచి జాన్స్కర్, ద్రాస్ అనే రెండు జిల్లాలను ఏర్పాటు చేశారు. విస్తీర్ణం పరంగా అతిపెద్ద కేంద్రపాలిత ప్రాంతమైనప్పటికీ, జనాభాలో రెండో అతి తక్కువ స్థానంలో ఉన్న లద్దాఖ్‌లో 2011 జనాభా లెక్కల ప్రకారం దీని విస్తీర్ణం 86,904 చదరపు కిలోమీటర్లు ఉండగా జనాభా 2.74 లక్షలుగా ఉంది. పరిపాలన సౌలభ్యం కోసమే కొత్త జిల్లాలను ఏర్పాటు చేసినట్లు లెఫ్టినెంట్ గవర్నర్? వినయ్ కుమార్ సక్సేనా తెలిపారు. కొత్త జిల్లాల ఏర్పాటుతో పరిపాలనా సౌలభ్యం పెరగడంతో పాటు వృద్ధి, ఉపాధికి కొత్త మార్గాలు ఏర్పడనున్నాయని సక్సేనా తెలిపారు. ఈ నిర్ణయంతో లద్దాఖ్‌లోని మారుమూల ప్రాంతాల్లో అభివృద్ధి వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. లద్దాఖ్‌లో ఐదు కొత్త జిల్లాలు ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, 2024 అగస్టులో వెల్లడించారు. త్వరలోనే హోం మంత్రి అమిత్ షా రెండు రోజుల షటు పర్యటించనున్న నేపథ్యంలో తాజాగా ఆ ఐదు జిల్లాలను ఏర్పాటు చేస్తూ లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ ఆమోదముద్ర వేశారు.

**రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా జమ్ము కశ్మీర్**

2019 ఆగస్టు 5న అప్పటి జమ్ము కాశ్మీర్ రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా జమ్ము కాశ్మీర్, లద్దాఖ్‌గా విభజించింది కేంద్ర ప్రభుత్వం. అదే సమయంలో ఆ రాష్ట్రానికి ప్రత్యేక హోదాను కల్పించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 370ని కూడా రద్దు చేసింది. శాసనసభ లేని కేంద్రపాలిత ప్రాంతంగా లద్దాఖ్ కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పాలనలో ఉంది.